

నేటి దినపత్రిక

# సూర్య అన్నమయ్య

www.suryaa.com

పేజీలు 8

మంగళవారం | 28 అక్టోబర్ 2025





## తుఫాన్‌లో తెలుగు తమ్ముళ్ల సేవలందించాలి

**-రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** మొంతా తుఫాను ముగిసే వరకు మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్‌లు బూత్ ఇన్చార్జులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలనీ,అధికారులతో సమన్వయం చేసుకొని ఎప్పట కప్పుడు అప్రమత్తంగా ఉంటూ సహాయక చర్యల్లో పాల్గొనాలి అని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. సోమవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా తుఫాను సహాయక చర్యల్లో తెలుగు తమ్ముళ్లు పాల్గొనాలని, ప్రతి మండలం నందు ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, చెరువులు నిండుకుండలా ఉండటంతో అవి పొంగి పొర్లి ప్రవహించేటప్పుడు వాగులు వంకలు రోడ్లు దాటవద్దనీ,తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తున్నప్పుడు ప్రజలు ఇండ్లలో నుంచి బయటికి రావద్దనీ, ప్రజా భద్రతే లక్ష్యంగా సేవలు అందించాలని,చంద్రబాబు స్ఫూర్తితో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చెయ్యాలనీరాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు.





# హైవే చాటున భూ మాయగాళ్లు

2లో..




*** సంపూర్ణ సహకారం అందించిన రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు**

*** అసలైన అర్హుల కేకలు**

*** సందు దొరికితే చాలు మాయం చేస్తున్న ఘనులు,,**

*** ఆధారాలు లేకపోయినా దోచిపెట్టిన అధికారులు,,,**

*** రక్షక కవచంగా బడా నాయకులు,,,**

రాజంపేటలోని హైవేకి ఇరువైపులా ఉన్న భూములు చాలావరకు భూ రాబందులు తన్నుకుపోయాయి. ముఖ్యంగా కడప చెన్నై జాతీయ రహదారిలో తమ భూములను వదిలేసి ఎవరైనా ఉద్యోగాల కారణంగానో, విదేశాల్లో ఉంటున్న కారణంగానో ఆదమరిస్తే ఇక అంతే సంగతులు. ఇలాంటి సంఘటనలే బాధితుల కంట కన్నీరు మిగిలిస్తుంటే, అడ్డగోలు గా దారి దోపిడీ దొంగల కంటే నీచంగా ఇతరుల భూములను తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో కాజేస్తున్నారు.

## మొంథా తుఫానుతో నిండే చెరువులపై నిఘా పెంచండి

**- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మొంథా తుఫాను నేపథ్యంలో హెచ్ఎన్ఎస్ఎస్ - పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా నిండే చెరువులపై నిఘా పెంచి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ నిశాంత్ కుమార్ బికొత్తకోట మండలం, గుమ్మసముద్రం, పెద్దచెరువును పరిశీలించారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని వివిధ చెరువులునిండి ఓవర్‌ఫ్లో అయ్యేపరిస్థితులు ఉన్న సందర్భంగా బి.కొత్తకోట మండలం గుమ్మసముద్రం పెద్దచెరు వును ఆకస్మిక తనిఖీచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో వివిధ విషయాలు చర్చించారు.పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా ఎన్నిచెరువులు నిండుతాయి, వాటిల్లో ఎన్ని పూర్తిగా నిండాయి. తదితర విషయాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వర్షం ప్రభావము వల్ల పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా నిండే చెరువులలో నెలకొన్న పరిస్థితిని పరిశీలించారు.పుంగనూరు బ్రాంచ్‌కెనాల్‌వల్ల నిండేచెరువులు ఓవర్‌ఫ్లో అయితే తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులకు పోలీస్ మరియు రెవెన్యూ అధికారులకు తగిన సూచనలు చేశారు.ప్రమాదకరంగా ఉండే వాగులమీదుగా ప్రజలు ప్రయాణాలు సాగించకుండా హెచ్చరికలు జారీ చేయాలని పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ముఖ్యమైన వాగుల దగ్గర సిబ్బందిని ఏర్పాటు చేయాలని హెచ్ఎన్ ఎస్ఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఇతర ముఖ్యమైన చెరువులపై నిఘా పెంచి అన్ని చర్యలకు సంసిద్ధంగా ఉండాలని నీటిపారుదల అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈవిట్టల్ ప్రసాద్, ఈఈ అమరనాథ్ రెడ్డి,డిఈ వెంకట ప్రతాప్,బి.కొత్తకోట మండల తాసిల్దార్ బాబ్ జాన్,పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.







## ఇండ్ల మధ్యలోని చేరిన వరద నీరు

# ఎవరి తప్పిదం....?

**-ఇష్టానుసారంగా ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన అధికారులుదా..?**

**-పొలాలను ఫ్లాట్లుగా చేసే అమ్మిన రియల్ ఎస్టేట్ వారిదా..?**

**-చెరువు కాలువలు పై అక్రమ నిర్మాణాలు చేసిన వారుదా..?**

**-మామూలు వచ్చింది ఏమన్నా చేసుకోండి అన్న వారిదా..?**

**-నాయకుల అండదండలతో ఇష్టానుసారంగా కాలవలను ఆక్రమించిన వారిదా..?**

**-నేడు మాకు న్యాయం చేయండి అంటూ కార్యాలయాల చుట్టూ తిరిగితే లాభం ఏంటి..?**

**నందలూరు మేజర్ న్యూస్:**నీళ్ల దారిన నీళ్లు పోతాయి అనేది మనం వింటున్న సామెత మండలంలోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీలో అరవపల్లీ పాత పంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు దాదాపు 12 కాలువలు ఉండేవి. రానురాను అవి అతరించి పోయి ఇండ్లు దర్శనం ఇస్తున్నాయి. గతంలో పంచాయతీ అధికారులు రాజకీయ ఒత్తిడి వలన ఆర్థిక ఒత్తిడి వలన ఎవరు వచ్చిన కళ్ళు మూసుకొని ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడం జరిగింది. వాటివల్ల కాలువలు పూర్తిగా కనుమరుగు ఐపోయాయి. కాలువలు చుట్టూ ప్రక్కల వందల ఎకరాలు వ్యయసాయ భూమి ఉండేది. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను మిగతా 2లో

సూర్య
www.suryaa.com



## ఇద్దరిపై పోక్సో కేసు నమోదు



**లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామం ఈడిగపల్లిలో మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన శివ, నాగేంద్రలపై పోక్సో కేసు నమోదు అయిందని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో లోపలికి చొరబడి దాడికి ప్రయత్నించగా, స్థానికులు వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ రవీంద్ర బాబు తెలిపారు

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు







**నందలూరు మేజర్ న్యూస్:** నిన్నటి రోజున కడపలోని మాంటిస్సోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరిగిన అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీల్లో, నందలూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. యేసుప్రియ మరియు బి. నక్షత్రలి అండర్ 14 విభాగంలో వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు, వీరిరువురు నెల్లూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో త్వరలో పాల్గొంటారు. అలాగే అండర్ 17 విభాగంలో కే. శివ మంజులలి కూడా వాలీబాల్ పోటీలకు ఎంపిక కాబడింది మరియు త్వరలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా నందలూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.మాధవి లత మాట్లాడుతూ, అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని,భవిష్యత్తులో జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరుతూ, ఎంపికైన విద్యార్థినీలను ఘనంగా అభినందించి, వారికి అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల పిడి యం.సుస్మిత, పిఈటి పి.జగన్ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## ఇండ్ల మధ్యలోని చేరిన వరద నీరు ఎవరి తప్పిదం...?



**(మొదటి పేజీ తరువాయి)**ఫాట్లుగా మరిచి అమ్మడం జరిగింది. కాలువల ద్వారా వచ్చే నీళు ప్రక్కనే ఉన్న పోలాలోనికి వెళ్లివి, ఆ పరిస్థితి ప్రస్తుతం దర్శనం ఇవ్వడం గమనార్హం. దీనికి తోడుగా ప్రధాన కాలువ చెయ్యేరు నది నుండి కన్యక చెరువు నీళ్లు పోయేవి, కాలువ గతంలో 15 అడ్డుగుల లోతు, 30 అడుగుల వెడల్పు ఉండేది. అది ఇప్పుడు 10 అడుగులు కూడా లేదు కబ్జాదారులు చేతిలో పూర్తిగా ఆక్రమణకు గురైంది. అందులోని నాయకులు, అధికారులు హస్తం లేకపోలేదు అనడంలో సందేహంలేదు. ఎవరు అధికారంలో ఉంటే వారి హవా వల్ల అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం తప్ప చేసేది ఏమీ లేదు. కాలువ దిగువ ప్రాంతం వర్షం పడితే నీళ్లు చుట్టు ముట్టడం అందరికీ తెలిసిందే. ఆ స్థలాల్లో ఇండ్ల నిర్మాణం చెడం ఎవరి తప్పు..? అనుమతులు ఇచ్చిన వారీదా లేక రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాయలో పడి కొనుగోలు చేసిన వారీదా..? పైకం ఇస్తే ఎక్కడైనా అనుమతులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధంగా అంతవరకు ఇటువంటివి జరగడం సరా మామూలే.., నాయకుల అండదండలతో ఇష్టానుసారంగా కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేసే వారికి నోటీసులు ఇచ్చిన అధికారులకు బెదిరింపులు ఇచ్చిన సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. కాల క్రమేణా ఒకరని చూసి ఇంకొకరు అదే కోవ లో చేరడం మామలు గా మారిపోయింది. వర్షాలు వచ్చినపుడు అధికారులు మమల్ని పట్టించుకోవడం లేదు అని గొడవ చేసే వారు గతం జరిగిన విషయాలు మీకు తెలియదా..? మనం కట్టుకున్న ఇండ్లు , మన నివసించే ప్రదేశం గతం దాని స్వభావం ఎలా ఉండేదని గమనిచలేదా.. కొంచం వర్షం వస్తె ఇంటి చుట్టూ నీళ్ల నిలబడడం అందరికీ తెలుసు కానీ ఆ ప్రాంతం లోనే ఇండ్లు కొనుగోలు చేస్తుంటారు. దానికి ఎవరు బాధ్యులు ఒక సారి ఆలోచించాలి కదా.. నేడు అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరుస్తున్నారు అని అనడం ఎంత వరకు సమంజసం ఆలోచించాలి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాయలో పడి విలువ లేని భూములు కొనుగోలు చేసి నేడు ఇబ్బందులు పడడం ఎలా.. సమస్య గురించి మండల వదులుగా అన్ని తెలిసిన సమస్య వస్తె అధికారులను దూషించడం మామూలే ఐపోయింది. ప్రధాన కాలువలు అన్ని ఆక్రమణకు గురైన్నాయి, వాటిని నేడు క్రమబద్ధం చేయడం అంటే కత్తి మీద సాము లాంటిది. గతంలో కూడా ఇలా చాలా నోటీసు లు ఇచ్చారు . ఇది కంటి దులుపు చర్య లా కాకుండా గట్టి నిర్ణయం గా ఆక్రమణలు తొలగిస్తే అందరికీ మంచి జరుగుతుంది.



# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**-ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండీ**




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం లోని మంగంపేట ఏపిఎండీసీ కార్యాలయం దగ్గర ఏఐటియుసి ఎంప్లాయిస్ యూనియన్ మరియు త్రివేణి కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు మురళి మాట్లాడుతూ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మన భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలో పురుడు పోసుకున్నది మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులలో కార్మిక గర్జన ల నుండి ఏఐటీయూసీ ఆవిర్భవించింది, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం అందరికన్నా ముందే నినదించి సంఘం ఏఐటీయూసీ. దేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు పోరు కలిపిన మొనగాడి సంఘం కార్మిక హక్కుల కొరకు జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న సౌకర్యాలను అమల్లో ఉన్న చట్టాలను ఎన్నిటినో సాధించింది ఏఐటీయూసీ. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక వ్యతిరేక రాజకీయ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేయడంలో రోజురోజుకు ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను కుదించుకుపోతుంది. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కుల పై మునుపెన్నడూ లేని రీతిలో దాడులు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సరళీకరణ ఆర్థిక విధానాలకు ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయానికి ఎఫ్ డిఐ వంటి వాటికి వ్యతిరేకంగామ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కలగా ఉన్న కార్మిక చట్టాలు మార్పు పైన మోడీ ప్రభుత్వం ప్రధాన దృష్టిని కేంద్రీకరించింది అని ఉద్యోగుల నియామకం తొలగింపులో పూర్తి స్వేచ్ఛను యాజమాన్యాలకు దారాదత్తం చేసే నిర్ణయాలు చేసిందని వారు విమర్శించారు. భారతదేశంలో కార్మిక వర్గం నెత్తురు చిందించి ప్రాణ త్యాగాలు చేసి సాధించినటువంటి కార్మిక చట్టాలను రూపుమాపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకురావడం చాలా దారుణం అని వారు అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. అక్టోబర్ 31న ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎపిఎండీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దినేష్, హరి ,త్రివేణి కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, వెంకటరమణ, వరప్రసాద్ హాజరైనారు.

# ప్రజలకు ప్రమాదకరంగా రోడ్డు ప్రక్కన మారిన ఎండిన వృక్షం

**-పైన కరెంటు తీగలు ఒకవైపు వర్షం ప్రమాదం అంచున ప్రజలు**

**-ఆర్ అండ్ బి అధికారులారా ఈ చెట్టును తొలగించండి ప్రజల మొర**

**చిట్వేలి మేజర్ న్యూస్:** చిట్వేలి నుండి రాపూరు కోడూరు కు వెళ్లే ప్రధాన రహదారి టీవీఎస్ షోరూం ఎదురుగా ఎండిపోయిన ఓ వృక్షం సంవత్సరాలనుండి అలాగే దర్శనమిస్తుంది ఆ వృక్షంపై కరెంటు తీగలు పొరపాటున ఏదైనా జరగరాని జరిగి ఆ ఎండిపోయిన వృక్షం నేల కొరికితే ప్రమాదాన్ని ఊహించడానికి ప్రజలు భయప్రాంతులకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో వెళ్లాలన్న ఆ చెట్టు వైపు చూస్తూ వెళు తున్నారు. దానికి కారణం వర్షాకాలం వచ్చింది వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. భూమి మెత్తగా మారి ఎక్కడ చెట్టు కింద పడిపోతుందో కరెంటు తీగలు ఎక్కడ తెగుతాయో అన్న భయాందోళనలతో బిక్కుబిక్కుమంటూ అదే చెట్టు కింద చిన్న వ్యాపారాలు చేసుకునేవారు. అదే రోడ్డున నడిచి వెళ్లేవారు. అదే రోడ్డుపై వాహనాలు సైతం ఆ చెట్టు వైపు చూడని వారే ఉండాలని ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి పలుమార్లు ఏ అధికారికి చెప్పినా ఎవరూ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రమాదం జరిగినప్పుడు వచ్చే అధికారులు ప్రమాదాలు జరగకుండా అరికట్టాల్సిన బాధ్యత ఆ అధికారులకు లేదా అని ప్రజలు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మండలంలో వర్షం కురుస్తూ దానికి తోడు భారీగా ఈదురు గాలులు తోలాయ్ అంటే ప్రమాదం కచ్చితంగా పొంచి ఉందన్న మాటలు ప్రజల నోట టూటల వినపడుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత సంబంధిత అధికారులు ఎవరికి ఏం సమాధానం చెప్తారు కాస్త ఆలోచించాలని కూడా ప్రజలు హితవు పలుకుతున్నారు. రెండు గంటలు పెట్రోల్ రంపం మిషన్లతో పని చేస్తే ఆ చెట్టు అక్కడ లేకుండా పోతుంది దాన్ని చేయించడానికి కూడా ఆ అధికారులు రాకుండా పోతే రోడ్డుమీద వెళ్లే ప్రయాణికులకు ప్రజలకు భద్రత ఎవరు కల్పిస్తారని ఆ ప్రాంతంలోనే వశిస్తున్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వర్షాలు భారీగా పడకముందే ప్రమాదం జరగకముందే ఆ ఎండిపోయిన చెట్టును తొలగించి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని సంబంధిత ఉన్నత స్థాయి అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

## హైవే చాటున భూ మాయగాళ్ళు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నిబంధనలు పాటించాల్సిన అధికారులే కాసుల కక్కుర్తి పడి తమకు ఆదాయం వస్తే చాలు అవతల ఎవరి కుటుంబాలు పోయినా పర్లేదని ఉద్దేశంతో చేసిన తప్పులకు, నిర్లక్ష్యానికి అనేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురుస్తుంది. ముఖ్యంగా రాజంపేట కడప చెన్నై జాతీయ రహదారిలో రోడ్డుకు ఇరువైపులు ఉన్న భూములు విషయంలో అసలైన ఓనర్ల కంటే నకిలీ వాళ్ళు తయారై గుట్టు చప్పుడు కాకుండా అధికారులను అడ్డుపెట్టుకొని ఓనర్లు అయిపోయారు. ఒక వ్యక్తి భూమి హైవేకి అటువైపు ఇటువైపు ఉంటే వాటిని గుర్తించడం, దానికి సంబంధించిన ఎవరు ఈ భూములను పట్టించుకోకుండా బయట ఉండారనీ తెలుసుకోవడం, అటు తర్వాత ఆ భూములకి వారసుడుగా ఉన్న వారి దరిదాపుల్లో ఉన్న వ్యక్తులను గుర్తించడం వెంటనే అధికారులను బుట్టలో వేసుకొని ఆ భూములను కొట్టేయడం ఇది రాజంపేటలో జరుగుతున్న భూ దోపిడీదారుల దినచర్య.

ముఖ్యంగా జాతీయ రహదారిలోని ఒక సర్వే నెంబర్లు ఒక వ్యక్తి 1977లో భూమిని కొంటే 2010లో ఆ భూమిని ఆయన వారసులని చెప్పి వేరొకరికి అమ్మడం, అటు తర్వాత వారు ఇంకొకరు అమ్మడం, తర్వాత ప్రస్తుత ఆన్లైన్ లో మాత్రం మరొకరి పేరు ఉండడం చూస్తుంటే రిజిస్ట్రేషన్ లతో సంబంధం లేకుండా ఆధారాలతో ఎటువంటి ఇబ్బంది లేకుండా రెవెన్యూ అధికారులు ఎలా ఆన్లైన్లో చేసి ఇతరుల నోర్లు కొడుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. అలాగే మరొక సర్వే నెంబర్లు దాదాపు 80 సెంట్లు భూమి ఒక పెద్దాయన కొనుగోలు చేస్తే అటు తర్వాత ఆ భూమిలో నుండి 20 సెంట్లు హైవే రహదారి వెళ్లడం మిగిలిన భూమిని అసలైన వారసులకు కాకుండా ఎటువంటి ఆధారాలు లేకుండా వేరొకరికి ఆన్లైన్ చేయడం చూస్తుంటే మరి ఆన్లైన్ చేసిన రెవిన్యూ అధికారికి కనీస ఇంగిత జ్ఞానం ఉందో లేదో అర్థం కాని పరిస్థితి. ఎందుకంటే ఉద్యోగాలలో చేరినప్పుడు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పినా రాజంపేట తాహసిల్దారుగా పనిచేసిన రవి శంకర్ రెడ్డి అనే అధికారికి ఈ నిబంధనలు ఏమీ తెలిసినట్లు.

ఎందుకంటే ఆయన ఒక వ్యక్తి ఇంటిపేరు తండ్రి పేరు ఉంటే చాలు ఆ తండ్రి పేరు గలవారు వీరితో సంబంధం లేకపోయినా ఆన్లైన్ చేసేస్తారు. కనీసం అందుకు తగ్గ ఆధారాలు కానీ ఇతర వివరాలు కానీ ఏమీ ఆలోచించరనే విషయం ఇటీవల బాధితులు బయటపెడుతున్న విషయాలతో బట్టబయలు అవుతుంది. మరి ఒకరి ఆస్తిని వారి వారసులకు మార్చాలంటే కనీస విచారణ ఆధారాలు అవసరమనే అవగాహన లేని ఇలాంటి అధికారులు ధనదాహమే ప్రథమ కర్తవంగా పనిచేయడం వల్ల అనేకమంది తమ విలువైన ఆస్తులను కోల్పోవడమే కాకుండా అష్ట కష్టాలు పడవలసి వస్తుంది. మరి రెవిన్యూ శాఖలో అప్పటి అధికారితో పాటు కార్యాలయాలలో ఎవరెవరూ భూమాయ గాళ్ళకు సహకరించారో అన్ని వివరాలతో సహా బట్టబయలు కానుంది. నేటి నుండి జాతీయ రహదారులను ప్రతి సర్వే నెంబర్ పై అప్పటి రెవిన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది చూపించిన చేతివాటంపై ప్రత్యేక కథనాలు ప్రతిరోజు వెలువబోతున్నాయి. రేపటి కథనంలో సర్వే నంబర్ల మోసం చేసి భూములు కాజేసిన వారి వివరాలు,ప్రస్తుతం ఉన్న వారి వివరాలు,బాధితుల వివరాలు ప్రచురించబోతున్నాం.

# ఒంటిమిట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురవయ్య (సింహాద్రి)

### -మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా విజయ కుమారి





**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండల అధ్యక్షునిగా మండల అధ్యక్షుడుగా గురవయ్య (సింహాద్రి)నీ నియమించడం జరిగింది. ఒంటిమిట్ట మండలం మహిళా అధ్యక్షురాలుగా విజయకుమారి ని నియమించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డికి, డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్‌కి, నామీద నమ్మకంతో ఈపదవి రావడానికి సహకరించినటువంటి రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూల భాస్కర్ కిప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ఒంటిమిట్ట మండలంలో అభివృద్ధి జరగడానికి మా వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పి తెలియజేస్తున్నాం.

# అత్యవసరమైతే తప్ప "మొంథా" తుఫాను సమయంలో బయటకు రావద్దు

### - ఒంటిమిట్ట మండల ప్రజలకు బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** వాతావరణ శాఖ అధికారులు ఇచ్చే సూచనలు తూచా తప్ప కుండా పాటించాలి అన్నారు.ఏ సమాచారం అయినా సమీపంలో ఉన్న మండల రెవిన్యూ, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలకు సమాచారం ఇవ్వాలి అని తెలిపారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లు ఎదురైనా సహకారం అందించడానికి సిద్ధంగా ఉండాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# భుజంగేశ్వర స్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా ఉంగరాల సురేంద్ర కుమార్





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు లోని అతి పురాతన భువనేశ్వరీ దేవి సమేత శ్రీ భుజంగేశ్వర స్వామి వారి దేవస్థానం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక మాస ఉత్సవములు సందర్భంగా చైర్మన్ గా ఉంగరాల సురేంద్ర కుమార్ మరియు పాలకవర్గం , సిబ్బంది, అర్చకులు పవన్ స్వామి, ధూర్జటి యోగేశ్వర శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాస ఉత్సవాలు రంగ రంగ వైభవంగా జరిగినవి. అందులో భాగంగా ఈరోజు మొదటి కార్తీక సోమవారం శుభ సందర్భంగా తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అంతేకాకుండా 27-10-2025 బుధవారం నుండి 20-11-2025 వ తేది గురువారము వరకు విశేషమైనటువంటి ఈ కార్తీకమాసంలో భక్తులందరూ పాల్గొనీ స్వామి వారి యొక్క కృపకు పాత్రులు అవుతారని కోరు కుంటూ ఉంగరాల సురేంద్ర ఆలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులం దరూ పాల్గొని స్వామి వారికి అమ్మవారికి కార్తీక దీపం వెలిగించి వారి కోరి కలను కోరుకొన్నారు.







# చెత్త పై వచ్చిన చిల్లర భాగాల పంపిణీపై-సర్వసభ్య సమావేశం రసాభస

### -కమిషనర్ తీరుపై వైసిపి కౌన్సిలర్ల ఆగ్రహం
### -సమావేశంలో లోనే నేలపై బైటాయించిన వైఎస్ఆర్సిపి వైస్ చైర్మన్ మర్రి రవి





**రాజంపేట మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్నటువంటి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సభ్యులు కోరారు.సోమవారం పురపాలక కార్యాలయంలో చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే ఆకే పార్టీ అమర్నాథరెడ్డి రాజ్యసభలు రఘునాథ్ రెడ్డి సమావేశంలో జరిగిన సర్వసభ్య సమావేశం రసాభసగా మారింది. మునిసిపల్ కమిషనర్ తీరుపై వైసీపీ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ మర్రి రవి కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బందిపై తీవ్ర ఆరోపణలు చేశారు. పురపాలక సిబ్బంది పలుచోట్ల అవినీతికి పాల్పడుతున్నారని, సీనియర్లను కాదని జూనియర్ అసిస్టెంట్ గా ఉన్న వ్యక్తికి ఆర్.ఐగా పదోన్నతి ఎలా ఇస్తారని ప్రశ్నించిన అనంతరం సమావేశంలో లోనే నేలపై బైటాయించిన వైఎస్ఆర్సిపి వైస్ చైర్మన్ మర్రి రవి . కమిషనర్ కేవలం తన స్వలాభం కోసమే ఇలా చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధమని ప్రతి దుకాణాల వద్దకు వెళ్లి కవర్లను సేకరించారని, అనంతరం పురపాలక కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి తిరుపతి నుండి ఓ కవర్ల తయారీదారుడిని పిలిపించి అతని దగ్గర మాత్రమే కవర్లు కొనుగోలు చేయాలని దుకాణాదారులకు మునిసిపల్ అధికారులు సూచించారని, తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి అంటూ సమావేశంలో వైస్ చైర్మన్ రవి చర్వాణిలో ఆడియో రికార్డింగ్ వినిపించారు. తీరు మార్చుకోకపోతే రాజీనామా చేస్తానని సమావేశంలోనే నేలపై బైఠాయించారు. కౌన్సిలర్ పోలా రమణారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, ప్రతి కౌన్సిలర్ కు ముగ్గురు చొప్పున భారీశుద్ధ కార్మికులను అప్పగిస్తే తానే పారిశుద్ధ్య నిర్వహణ చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని కమీషనర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గత నాలుగు సంవత్సరాల అభివృద్ధి, నిధులు వినియోగంపై శ్వేత పత్రం విడుదల చేయాలని టిడిపి కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల చుట్టుపక్కల పరిస్థితులమీద పర్యవేక్షించిన బిజెపి నాయకులు





**రైల్వేకోడూరు మెజర్ న్యూస్:** రైల్వేకోడూరు కొత్త బజారులోని 2 వార్డులో గల మండల ప్రాథమిక పాఠశాల చుట్టుపక్కల ఉన్న పరిస్థితుల మీద ప్రజలనుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు స్థానిక బిజెపి నాయకులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.అక్కడ స్కూల్ బయట ఉన్న దుస్థితి పందులకు,ఎనుములకు స్వర్గధామంగా ఉన్నట్లుంది .ఇక అసలు విషయానికొస్తే మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేయడానికి సంస్థాగతంగా ఎన్నో సంస్కరణలు తీసుకొస్తుంటే క్రింది స్థాయి అధికారుల అలసత్వంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి పిల్లలకు శాపంగా మారుతోంది.ఈ సమస్యలను పరిష్కరించాలని సంబంధింత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు మరియు కిసాన్ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ , వీహెచ్ పి దరిశ వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుప్పాల కిరణ్ , మండల ఆఫీస్ సెక్రటరీ అందరివాడు సుబ్బారావు, మహిళా నాయకురాలు కుప్పాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్య జిల్లాలో రోడ్డు భద్రతా తనిఖీలు

**కురబలకోట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం రోడ్డు భద్రతను పెంపొందించేందుకు, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మదనపల్లి డీఎస్పీ మహేంద్ర గారు, రూరల్ సీఐ సత్యనారాయణ పర్యవేక్షణలో ముదివీడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవింగ్ తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన యువకులు మోటార్ వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను, మొత్తం 25 వాహనాలను తక్షణమే సీజ్ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో ముదివీడు ఎస్సై దిలీప్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**చట్టపరమైన హెచ్చరిక: కఠిన శిక్షలు ఖాయం!**

ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, మైనర్ డ్రైవింగ్‌తో పాటు ఇతర ఉల్లంఘనలకు సంబంధించి మోటార్ వాహనాల చట్టం ప్రకారం విధించే ముఖ్య నిబంధనలను పోలీసులు ప్రజలకు మరోసారి గుర్తు చేశారు. మైనర్‌కి వాహనం ఇచ్చిన యజమాని లేదా తల్లిదండ్రులకు రూ. 25,000 వరకు జరిమానా మరియు 3 సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించే అవకాశం ఉంది.

**పోలీస్ శాఖ విజ్ఞప్తి - రోడ్డు భద్రతకు సహకరించండి**

పోలీస్ అధికారులు జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు:లి తల్లిదండ్రులు తమ పిల్లలకు (మైనర్లకు) వాహనాలు ఇవ్వకుండా చట్టాన్ని గౌరవించాలని కోరారు. హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. వాహన పత్రాలు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ సక్రమంగా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి. రోడ్డు భద్రతపట్ల ప్రతిఒక్కరూ బాధ్యతతో వ్యవహరిం చాలని, నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.ఈ ప్రత్యేక డ్రైవ్ నిరంతరం కొనసాగుతుంది. రోడ్డు భద్రతను కాపాడడం, ముఖ్యంగా యువతను ప్రమాదాల నుండి రక్షించడం కోసం పోలీస్‌శాఖ కఠినచర్యలు కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

# గంజాయిని విక్రయిస్తున్న ఇరువురు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ మహేంద్ర



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె కేంద్రంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని సోమవారం అరెస్టు చేసినట్లు డిఎస్పి మహేంద్ర తెలిపారు. ఈ మేరకు స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషనులో డిఎస్పీ మహేంద్ర,సిఐ రాజారెడ్డి,ఎస్.ఐ రహమతుల్లా నిందితులను అరెస్ట్ చూపించారు. డిఎస్పీ మాట్లాడుతూ మదనపల్లె మండలం, వలసపల్లె మొలకలదిన్నెకి చెందిన గుర్రాల వాసు అలియాస్ ఎరుకుల శ్రీనివాసులు (35),కురబలకోట మండలం,తెట్టు ఆరోగ్యపురానికి చెందిన రత్నవేలు కుమారుడు గెంటిమ్ ఆనంద్ కుమార్ (27)లు మదనపల్లె పరిసర ప్రాంతంలో ఉన్న జాఫర్ అలీ,శివకుమార్ల దగ్గర నుంచి గంజాయి కొనుగోలు చేసి మదనపల్లె, అంగళ్లుతదితర ప్రాంతాల్లో రహస్యంగా యువతకు,విద్యార్థులకు విక్రయించే వారన్నారు. ఈ క్రమంలో తట్టివారిపల్లె వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా శ్రీనివా సులు,ఆనంద్ కుమార్ ఇద్దరూ పట్టుబడ్డారన్నారు. వీరివద్ద రూ. 20 వేల విలువ చేసే రెండు కిలోల గంజాయి పట్టుబడగా ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గతంలో శ్రీనివాసులుపై మూడు గంజాయి కేసులు ఉన్నాయన్నారు. గంజాయి సేవించిన పలువురిని గుర్తించి మొదటి తప్పుగా భావించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. గంజాయి సరఫరాలో ఇంకా ప్రమేయం ఉన్నవారినిగుర్తించి అరెస్ట్ చేస్తామని వెల్లడించారు.

## ప్రజలకు ప్రమాదకరంగా రోడ్డు ప్రక్కన మారిన ఎండిన వృక్షం కథనంపై స్పందించిన అధికారులు

### కలెక్టర్ ఆదేశాలతో కదిలిన ఆర్‌అండ్‌బి అధికారులు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** వర్షాలను దృష్టిలో పెట్టుకొని ముందుగానే ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకూడదని ప్రజలకు ప్రమాదకరంగా రోడ్డు ప్రక్కన మారిన ఎండిన భారీ వృక్షం నేటి దినపత్రిక సూర్య, కథనంపై ఎట్టకేలకు జిల్లా సర్వోన్నతాధికారి స్పందించారు. సోమవారం, ఆర్ అండ్ బి అధికారులు విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా ఎండిన భారీ వృక్షంపై ఉన్న కరెంటు తీగలను తొలగించి. ఆ ఎండిన భారీ వృక్షాన్ని భారీ క్రేన్ సహాయంతో ఆర్ అండ్‌బి డి ఈ జయప్రకాష్, ఏ ఈ నరేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ చలపతి, వారి వారి సిబ్బందితో చాకచక్యంగా ఆ భారీ ఎండిపోయిన వృక్షాన్ని క్రైమ్ సహాయంతో కిందికి దించి రంపాలతో ముక్కలు ముక్కలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బి డిజయప్రకాష్ ,మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాభావ తుఫాను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఆపద కానీ చిన్నపాటి సమస్య కూడా జరగకూడదన్న కారణంగా ఆయన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. చెట్టును తొలగించాలంటే ఎంతో నిబంధనలతో కూడినటువంటి వాటిపై క్షుణ్ణంగా పరిశీలించి చెట్టును తొలగించాల్సి వస్తుందని ఇస్తాను సారంగా చెట్లను తొలగించే అధికారం ఎవరికీ లేదని తెలియజేశారు. ప్రజలకు నష్టం వాటిల్లి వాటిపై ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల అనుసారం తొలగిస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. తుఫాను దృష్టిలో ఉంచుకొని ప్రజలు జాగ్రత్త వహించాలని సురక్షిత ప్రాంతాలను ఎంచుకొని తుఫాను బారిన నుండి పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బి డిఈజై ప్రకాష్, వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్మెన్ లు ఆర్ అండ్ బి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## అన్నమాచార్య యూనివర్సిటీలో "పట్టణీకరణ, స్థిరమైన అభివృద్ధి"పై సదస్సు ఘనంగా నిర్వహణ




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో "పట్టణీకరణ మరియు స్థిరమైన అభివృద్ధి: వ్యాపార నాయకులకు సవాళ్లు మరియు అవకాశాలు" అనే అంశంపై సోమవారం సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్‌కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ డా. సి. రామచంద్రయ్య ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం విద్యార్థుల్లో పట్టణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు వ్యాపార ఆవిష్కరణల మధ్య ఉన్న పరస్పర సంబంధంపై అవగాహన కల్పించడం. తన ముఖ్యోపన్యాసంలో డా. రామచంద్రయ్య భారతదేశంలో జరుగుతున్న వేగవంతమైన పట్టణీకరణ పర్యావరణానికి, సామాజిక సమతౌల్యానికి సవాళ్లు విసురుతోందని పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో సస్టైనబుల్ అర్బన్ ప్లానింగ్ అనేది అత్యవసరమని, భవిష్యత్ వ్యాపార నాయకులు తమ నిర్ణయాలలో పర్యా వరణం, సామాజిక బాధ్యత, ఆర్థిక సమతౌల్యం అనే మూడు ప్రధాన సూత్రాలను అనుసరించాలని ఆయన సూచించారు. "పట్టణీకరణ కేవలం సమస్య కాదు, అది అవకాశాల వేదిక కూడా. శుభ్రమైన ఇంధనం, గ్రీన్ నిర్మాణం, స్మార్ట్ ట్రాన్స్‌పోర్ట్, వ్యర్థ నిర్వహణ వంటి రంగాల్లో స్టార్టప్‌లు, వ్యాపార అవకాశాలు విస్తరిస్తున్నాయి" అని ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్రేరణా త్మకంగా మాట్లాడుతూ, "మీరు భవిష్యత్ మేనేజర్లు, నాయకులు. లాభదాయకమైన వ్యాపారం మాత్రమే కాకుండా, సమాజం మరియు ప్రకృతికి మేలు చేసే వ్యాపార నమూనాలను రూపొందించండి," అని పిలుపునిచ్చారు. అనం తరం విద్యార్థులు పట్టణ అభివృద్ధిలో వ్యాపార సంస్థల పాత్ర, ప్రభుత్వ విధానాలు, గ్రీన్ ఇన్నో వేషన్‌పై ప్రశ్నలు అడిగారు. డా. రామచంద్రయ్య వాటికి వివర మైన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని డా. టి. నవనీత (ఎంబిఎ విభాగాధిపతి) సమన్వయంతో, అధ్యాపకులు మరియు విద్యార్థుల సమక్షంలో విజయవంతంగా నిర్వహించారు. పాల్గొన్న వారంతా ఈ సదస్సు విద్యార్థుల దృష్టిని విస్తరించి, సమాజానికి ఉపయుక్తమయ్యే వ్యాపార ఆలోచనలకుదోహదంచేసిందని అభిప్రాయపడ్డారు.



## ప్రమాదం అంచున 11 కెవి కరెంట్ ఒరిగిన స్తంభం

### నేటి దినపత్రిక సూర్యకథనంపై స్పందన





**చిట్వేలి మేజర్ న్యూస్ :** ఎట్టకేలకు స్పందించిన విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారులకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుంది. ఎందుకు అనుకుంటున్నారా ప్రమాదం అంచున 11 కెవి కరెంట్ ఒరిగిన స్తంభం నేటి దినపత్రిక సూర్య ,కథనంపై ఆ శాఖ అధికారులు వెంటనే విరిగిన స్తంభాన్ని తొలగించి ఒకటికి రెండు స్తంభాలు ఏర్పాటు చేసి నూతన కరెంటు తీగలను వేశారు. సోమవారం, చిట్వేలు విద్యుత్ శాఖఏఈ చలపతి, తమ సిబ్బందితో కలిసి ఒరిగిన కరెంటు స్తంభాన్ని పక్కకు తీశారు. దాని పక్కనే ఉన్న మరో కరెంటు స్తంభం కూడా దెబ్బతినడంతో రెండు టీ ని మార్చేశారు. కొత్త స్తంభాలను అమర్చారు. దానికున్న కరెంటు తీగలను అమర్చారు. ఈ వర్షాలలో ఏమి జరుగుతుందో ఉన్న ఆ ప్రాంతానికి వెళ్లే ప్రయాణికులు ప్రజలు ఆందోళనకు ఉపశమనం లభించింది. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారులకు చిట్వేలి మండల ప్రజలు, ప్రయాణికులు నేటి దినపత్రిక సూర్య ,కథనంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అక్షర ఆయుధంతో అధికారులకు తెలియజేస్తూ ప్రజల పక్షాన నిలిచే నేటి దినపత్రిక సూర్య, ఇలాంటి కథనాలతో ప్రజలకు అధికారులకు వారధిల సేవలందించాలని చిట్వేలి మండల ప్రజలు కోరారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా నస్రిన్ బేగం బాధ్యతలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారి ప్రమోషన్ పై చిట్వేలి డిప్యూటీ ఎంపీడీవోగా నస్రిన్‌బేగం, సోమవారం, బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు, ఆమెకు బాధ్యతలు అప్పుజెప్పారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా మన్నారు. సిబ్బంది సహకారం కూడా తీసుకొని విధులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు, మేము కలిసి ప్రజలకు సేవలు అందించే విషయంలో వారి మాటను గౌరవిస్తూ ముందుకు వెళ్తామన్నారు. సిబ్బంది సహకారం తీసుకుంటూ ప్రజలు కూడా సహకరించాలని ఆమ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

### టిడిపి నాయకులు పంతగాని



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కి రెడ్ అలర్ట్ వాతావరణ శాఖ ప్రకటించారు. ముంచుకొస్తున్న మెంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్లో ఏదో ఒకచోట తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తీరం దాటే సమయంలో బలమైన గాలులు గంటకు 70,80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ప్రజలు మూడు నాలుగు రోజులు ప్రయాణాన్ని వాయిదా వేసుకోండి వర్షాలు పడుతున్న సమయంలో పిల్లలు మహిళలు అందరూ జాగ్రత్తలు పాటించండి. అత్యవసరమైతేనే ఇంట్లో నుండి బయటకు రండి లేదంటే ఇంట్లోనే జాగ్రత్తగా ఉండండి. జిల్లాలో భారీ వర్షాల నేపథంలో ఏదైనా విపత్తు సంభవించి నప్పుడు దగ్గరలో ఉన్న అధికారులకు సమాచారం ఇవ్వండి. చెరువులు, నదులు, వాగులు,వంకలుపొర్లిప్రవహించేటప్పుడురోడ్లు దాటేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించండని టిడిపి నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ నియోజక వర్గ ప్రజలకు తెలియజేసారు.

# శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో శివనామస్మరణతో మారుమోగిన క్షేత్రం

■ ప్రత్యేక అలంకారంలో స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం ■ మట్లి రాజుల ఆలయ నిర్మాణం అద్భుత శిలా సంపద



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అత్యంత భక్తి శ్రద్ధలతో కార్తీకమాసం తెల్లవారుజామున బ్రహ్మ స్నానాలు. మొదలుకొని శివారాధనలో భక్తులు మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని. మండల కేంద్రం లోని భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, దేవస్థానంలో అత్యంత వైభ వంగా కంకర్యాలునిర్వహించారు. ఆ శివాలయంలో కార్తీకమాస పర్వదినాలలో విశేష పూజలు నిర్వ హించడం ఆలయ విశిష్టత. దాతల సహకారంతో వేల మందికి అన్నదానం. నిర్వహిస్తారు. అన్నదా నానికి ఉభయ దాతలుగా అధిక సంఖ్యలో పాల్గొంటారు. ప్రతివారం, ఒక్కొక్క ఉభయ దాత బాధ్యత తీసుకొని స్వామివారి అలంకారాలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా అలంకారంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మ, స్వామి వారి కైకరియాలు నిర్వహించేందుకు విశేషంగాముందుండినిర్వహిస్తారు. చూడము చ్చటగా అమ్మవారి అలంకారం చేస్తారు. సోమవా రం, మొదటివారం సందర్భంగా పసుపు కుంకుమ తోపూల అలంకరణతో అమ్మవారి దర్శన భాగ్యాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం మహా మంగళ హారతి మం త్రపుష్పం.వంటిప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయానికివిచ్చేసే భక్తులకు ఆలయ నిర్వహకులు గట్టి ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలో ఉన్న



బ్రహ్మసూత్రంకలిగినశివలింగంఉండడం విశేషం గా ఇక్కడ ప్రజలే కాక సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు ప్రజలు పాల్గొని స్వామివారి సేవలో తరిస్తారు.తుఫానుదృష్టిలో పెట్టుకొని ఆలయ నిర్వ హకులుభక్తులకుతగుజాగ్రత్తలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించండి

■ బియాండ్ ఎస్.ఎల్.ఎలోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలి

■ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ■ అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్,టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో,బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్.ఎల్.ఏ. దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో కూడిన పరిష్కార మార్గం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్క రించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్గాపరిశీలిస్తుందని,కాబట్టి అధికారులం దరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరి ష్కారంకోసంఎంతోప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయా లపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొ న్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన



ప్రజలనుండిఅర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూ ర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదా రులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్స్,టీసౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధు సూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,ఏడి సర్వే భరత్ కుమార్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలజిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మిట్స్ డీమ్డ్ యూనివర్శిటీలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు యూనివర్సిటీలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో అర్చిటెక్చరల్ మోడలింగ్ యూసింగ్ రెవి అనే అంశంపై ఆరు రోజుల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడ్డె బ్రహ్మేష్, ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ ప్రోగ్రామ్స్,ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్,ఆంధ్రప్రదేశ్ హాజ రయ్యారు.ఈ సందర్భంగా బ్రహ్మేష్ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో తాజా పద్ధతులు మరియు ప్రమాణాలపై అధ్యాపకులు మరియు విద్యార్థులను దృష్టి సారించాలని,అందుకు ఈ అర్చిటెక్చరల్ మోడలింగ్ సాఫ్ట్వేర్,రెవిట్ ఎంతగానో ఉపయోగ





పడుతుందన్నారు.ముఖ్యంగా నిర్మాణ,నాణ్యత నిర్వ హణలో నాణ్యత నియంత్రణ,వినూత్న పద్ధతు లు, మన్నిక,సామర్థ్యాన్ని పెంచే ఉత్తమ అభ్యా సాలను తెలుసుకోవాలని,వేగంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగంలో ఒక ప్రాజెక్ట్ యొక్క భద్రత, మన్నిక మరియు విజయం కోసం అధిక నాణ్యత ప్రమా ణాలను నిర్వహించడం చాలా అవసరమ న్నారు. ప్రాజెక్టులుసకాలంలోబడ్జెట్లో పూర్తయ్యేలా అవసర మైన అన్నిభద్రతా ప్రమాణాలకు అను గుణంగా ఉండేలా చేయడంలో నిర్మాణంలో నాణ్యత నియంత్రణ కీలక పాత్ర పోషిస్తుంద న్నారు.సివిల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదు వుతున్న విద్యార్థులకు ఈ సాఫ్ట్వేర్ ఉద్యోగ అవకాశా లను కల్పిస్తుందన్నారు.కార్యక్రమంలోసివిల్ ఇంజనీరి ంగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.విజయ కుమార్డీన్, స్కూల్ఆఫ్ఇంజనీరింగ్ డాక్టర్ దీపాం కర్రాయ్, స్కిల్డెవలప్మెంట్సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.బితురైరాజ్,కే.అనితవిద్యార్థులు పాల్గొన్నారు.

# చింతల రామచంద్రారెడ్డి, హరీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్సీపీ నేత డి.శ్రీ నివాసులు



**పీలేరు మేజర్న్యూస్ :** వైఎస్సార్సీపీ సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా ఇటీవల నియమితులైన వాల్మీకిపురం మండలం గండబోయినపల్లికి చెందిన డి. శ్రీనివాసులు (శీను) సోమవారం పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డిలను వాల్మీకిపురం, మదనపల్లిలోవారిస్వగృహాలలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా ఆయన తన నియామకానికి సహకరించినందుకు ఇద్దరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.తరువాత మాట్లాడిన డి. శ్రీనివాసులు మాట్లాడుతూ "నన్ను వైఎస్సార్సీపీ సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా నియమించడం నాకు గౌరవంగా ఉంది. ఈ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చేర్చేందుకు కృషి చేస్తాను. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచి, సోషల్ మీడియా వేదికగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ ప్రజాకల్యాణ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గండబోయినపల్లి వైఎస్సార్సీపీ నాయకులు సంజీవరెడ్డి, కిషోర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కృష్ణాంజినేయులు, రాజన్న, రామాంజులు, మల్లికార్జున, శేఖర్, చరణ్, రమణ, బాష, జాఫర్, ఖాదర్ భాష, సదాం, నావజ్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువు మొరవలను పరిశీలించిన అధికారులు



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో బురకాయలకోటమద్దినాయనిపల్లి సమీపంలో బట్నా యునిచెరువు మరువలను సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచనల మేరకు తాసిల్దార్ప్రదీప్ కుమార్, ఎంపీడీవో హరినారాయణ పరిశీలించారు. మొంథా తుఫాన్ తో కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండడంతో పెద్ద ఎత్తున రోడ్డుపై మరవవెళ్తోంది.వాహనదారులు,ప్రజలుమరువ దాటేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిప్రజలకుసూచించారు.ఎలాంటిప్రమాదాలు జరగకుండా సూచిక బోర్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎక్కువగా నీటి మరవ వెళ్లేటప్పుడువాహనదారులుసమన్వయం పాటించి రోడ్డు దాటాలని తెలిపారు.

# రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డిని కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**రాజంపేట,మేజర్న్యూస్ :** ఇటీవల రైల్వే బోర్డు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి గారికి పుష్పగుచ్చం అందజేసిశుభాకాంక్షలుతెలిపినడిఆర్సీసీ గుంతకల్లు రైల్వే సభ్యులు, రాయల సీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి. రాజంపేట పట్టణం ఆయన కార్యాలయం నందు కలిసి రైల్వే సంబంధిత సమస్యల మీద స్టాపింగ్ రైల్వే అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నవీన్,రామకృష్ణ, శివకుమార్ రాజు, కిరణ్ కుమార్,వెంకట సుబ్బయ్య ,శీను తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక అయిన బిసి గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థినులు



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు నందు గల మహాత్మ జ్యోతి భాపులే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందలూరులో సెకండ్ ఇయర్ ఎం.పి.సి చదువుతున్న విద్యార్థిని ఎస్.నిత్య ఏలూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో తన ప్రతిభ చూపి డిస్క్ త్రో మరియు షాట్ పుట్ విభాగంలో హర్యానాలో జరుగునటువంటి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు మరియు ఫస్ట్ ఇయర్ సి.ఈ.సి చదువుతున్న టువంటి కె.మానస కాంస్య పతకాన్ని సాధించిందని ఆకళాశాలప్రిన్సిపాల్ఎస్.నాగేశ్వరిఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థినులకు నీట్,జేఈఈ ప్రవేశాలకు ఈ పతకాలు ఉపయోగ పడతా యని, అలాగే మా పాఠశాల మరియు కళాశాల విద్యార్థినులను చదువులకే కాకుండా క్రీడలకు కూడా పెద్ద పీట వేస్తుందని ఆమె అన్నారు. విద్యార్థులకు మంచి శిక్షణ అందించి పాఠశాల మరియు కళాశాల పేరును రాష్ట జాతీయ స్థాయిలకు చేరుతున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.జి సునీత ను ఉపా ధ్యాయులు,అధ్యాపకులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## వృద్ధాశ్రమానికి మంచం వితరణ



**నందలూరు మేజర్‌న్యూస్:** ఇటీవల పరమపదించిన శ్రీమతి కొత్తపల్లి రామ లక్ష్మమ్మ గారి జ్ఞాపకార్థం నందలూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారి కుమారుడు కొత్తపల్లి రాజా చారి మాధవరం ( మృకుండా ఆశ్రమం ) అనాధ వృద్ధుల అవసరార్థం రెక్ లైనర్ మంచము ను ఇవాళ వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ కొత్తపల్లి రాజా చారి, లయన్ కుర్రా మణి యాదవ్, గురు ప్రసాద్, గంధం గంగాధర్, సురేష్,తాటి సుబ్బ రాయుడు , సునీల్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ గురు రాఘవేంద్ర మఠంకు విరాళం

**నందలూరు మేజర్‌న్యూస్:** కడప శంకర పురం లో నివాసం ఉండే గోపీకృష్ణ , పరిమళ ఏకైన పుత్రుడు భువన కృష్ణ నందలూరు మండలం లోని కుంపిణి పురం గ్రామంలో వెలసిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం కు శాశ్వత సేవా నిధికి గాను ఒక లక్ష రూపాయలు విరాళం సోమవారం అం దించారు. ఆలయం అభివృద్ధికి ఈ విధంగా చెందా ఇవ్వడం చాలా హర్షిం చదగ విషయం అని అన్నారు. రాఘవేంద్ర స్వామి మఠం ప్రారం భించి 21 సంవత్సరములుఅయినదిఅనిప్రతి రోజూ స్వామి వారి పూజా, కైంకర్యములు సక్రమంగా జరుగుతున్నవి అని, మఠం లో భక్తులకు అన్ని సదుపాయాలు ఉన్నవని అన్నారు. భక్తులు ఒకసారి తమ గ్రామాల్లోని మఠం కు విచ్చేసి స్వామినీసందర్శించిపూజార్చనచేయించి,స్వామి వారి కృపా అనుగ్రహమునకు పాత్రులుకాగలరని మఠం వ్యవస్థాపకులు బుజ్జి వెంకట్రమాచారులు కోరారు.



## మదనపల్లె జిల్లా ఏర్పాటులో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి

- కమిటీ సాకుతో కాలయాపన చేస్తున్న వైనం - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. రెడ్డీ సాహెబ్ విమర్శలు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె జిల్లా ఏర్పాటుపై అధికారిక ప్రకటన చేయడానికి ఏడాదిన్నరయిన ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం మదనపల్లె ప్రాంత ప్రజల దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు.సోమవారం బాస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె జిల్లా ఏర్పాటుపై ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామిని అమలు చేయడానికి ఇంక ఎంత సమయం కావాలని ప్రశ్నించారు.ఈ రోజు ఈనాడు దినపత్రికలో నూతన జిల్లాల పరిశీలన కమిటీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి ఇచ్చిన సమాచారం ప్రకారం మదనపల్లి జిల్లా విషయంలో సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని వ్రాయడం జరిగినది.కొన్ని నెలల నుంచి కమిటీ పరిశీలించినది ఏమిటి,చివరి దశలో ఇప్పుడు సాధ్యము అసాధ్యము అనే వాఖ్యం వాడడం ఏంటని ప్రశ్నించాడు.నాడు ప్రతిపక్షంలో వున్నప్పుడు యువగళం పాదయాత్ర సమయంలో నారా లోకేష్ బాబు, మదనపల్లె మిని మహనాడు సభలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామిలను గుర్తుచేశారు. మదనపల్లె జిల్లా చేయాలని డిమాండ్‌తో అనేక ఉద్యమాలు చేయగా,నాడు ప్రతిపక్షంలో వున్న టిడిపి,బిజెపి,జనసేన ఉద్యమంలో పాలుపంచుకుని,మేము అధికారంలోకి వస్తే జిల్లా ఖచ్చితంగా చేస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఆ ఉద్యమాల ఫలితంగానే నేటి కూటమి ప్రభుత్వం మదనపల్లె జిల్లా చేస్తామని హామీఇచ్చిందని,ప్రజలసెంటిమెంటుగాఆలోచించికూటమికి ఓట్లు వేయడం తోనే మదనపల్లెలో గెలిచిందని స్పష్టం చేశారు.ఇప్పటికైన మదనపల్లె ప్రజల ఆకాంక్షలకుఅనుగుణంగామదనపల్లెజిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోవీసీకేనాయకులుపీటీఎంశివప్రసాద్,బాహుజనసేన శ్రీచందు, సిపిఐ నాయకులు కృష్ణప్ప,సిపీఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావిత బాధితులకు పునరావాస కేంద్రం సిద్ధం

**చిట్వేలి మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా భారీ వర్షా జిలు కురవనున్నాయన్న వాతావరణ శాఖ అధికారుల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో చిట్వేల్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తుఫాన్ పునరావేశ కేంద్ర ఏర్పాట్లు సోమవారం,పూర్తి చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు ,తెలిపారు.ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కోసం సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని, ప్రభుత్వ అధికారుల ద్వారా జారిచేయ్యబడిన వార్తలనే నమ్మాలని విజ్ఞప్తి చేశారు.తుఫాన్ పరిస్థితులు చక్కబడే వరకూ ప్రజలుసురక్షిత నివాసాలలోనే ఉండాలని, ముఖ్యమైన పనులుంటేనే బయటకు రావాలని,ప్రభుత్వ అధికారుల నుండి వచ్చే సూచనలను పాటించాలని ప్రజ లకు తెలియచేసారు.పాఠశాల ఎన్ .సి.సి .అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ చిట్వేల్ మండలంలోని ప్రజలందరూ ధైర్యంగాను, అప్ర మత్తంగాను ఉండాలని, తుఫాన్ విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందన్న విషయాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు.మండల విద్యా శాఖ అధికారులు మాట్లాడుతూ,తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు మండలంలోని ప్రభుత్వ



ఉపాధ్యాయులు బాధితులకు తోడ్పాటు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.పాఠశాల పారిశుద్ధ్య ఆయాలు మరియు వాచ్మెన్ లచే బాధితులకు అవసరమయ్యే తరగతి గదులను, మరుగుదొడ్లను శుభ్రం చేయించడం జరి గింది. పునరావాస బాధితుల కోసం మంచినీటిని కాన్లతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది చెన్నయ్య, సుహాసిని, కిరణ్ కుమార్ రాజు ఆయాల బృందం,వాచ్ మెన్ వెంకట రెడ్డి పాల్గొన్నారు.

## బహుదా ప్రాజెక్టు జలహారతికి హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

- ఘనస్వాగతం పలికిన టిడిపి నేత ఆర్.జె.వెంకటేష్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఇటీవల కురుస్తున్న భారీవర్షాలకి నిమ్మనపల్లి మండలం,ముష్టూరు పంచాయతీలోని బహుద ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నుండి పరవళ్లు తొక్కుతోంది.ఈ నేపథ్యంలో సోమవారం జలహారతి ఇవ్వడానికి మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఎమ్మెల్యేకి శాలువా,పూలమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనకు ప్రకృతి సైతం సహకరిస్తోందన్నారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని,తద్వారా వాగులు,వంకలు,కుంటలు పొంగి ప్రవహిస్తుండగా చెరువులు పూర్తిస్థాయిలో నిండుతున్నాయన్నారు.అదేవిధంగా బహుదా ప్రాజెక్టు సైతం పూర్తిస్థాయిలో నిండడంతో గేట్లు ఎత్తివేయడం ద్వారా



అన్నదాతల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు.ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన జలహారతి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కావడం జరిగిందన్నారు. నిమ్మన పల్లి మండల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, మౌలిక సదుపాయాలకల్పనకుపెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని కొనియా డారు.ఎమ్మెల్యేసహకారంతోముమ్మందుమండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఎంతో బృహత్తరమైన జలహారతి కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

## మా పంచాయతీలో తొందరగా రీ సర్వే చేయించండి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలో తొందరగా రీ సర్వే చేయించండని స్థానిక ఎంపిటీసి బండారు మల్లికార్జున రైల్వే కోడూరు తహసిల్దార్ అమర్నాథ్ కు వినతి పత్రం అందజేశారు.పంచాయితీలో చాలా మంది రైతులకు ఆన్లైన్ చేయించుకోలేక నానా అవస్థలు పడుతున్నారు.కొంతమంది రైతులకు భూమి ఉన్న పాస్ పుస్తకాలు లేక మరి కొంతమందికి అను భవంలో లేదు.అదేవిధంగా ఇంకా కొంత మందికి అనుభవంలో ఉన్న ఆన్లైన్ లేదు. ప్రస్తుతం రీ సర్వే శెట్టిగుంటలో జరుగుతున్న తరుణంలో అనంతరం మా పంచాయతీ అనంత రాజు పేట లో రీ సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని ఎంపి టీసీ బండారు మల్లికార్జున కోరారు.అదేవిధంగా అదే పంచాయతీలో 2012లో నారాయణ రాజు పోడు పరిధిలో బంగ్లా మిట్ట ప్రాంతాల్లో 80 ఎకరాలలో కేవలం 40మంది లబ్ధిదారులకు పట్టాలు పంచా రని వారికే ప్రభుత్వ ఆన్లైన్ చేయించి పట్టాలు పాస్ పుస్తకాలు ఇచ్చారని, ఇంకా చాలామంది భూమి లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తొందరగా రీసర్వే చేయిస్తే భూకబ్జా దారులపై చర్యలు చేపట్టవచ్చునని తెలిపారు.కాగా ఒకే కుటుంబం పేరుతో 15 ఎకరాల పైగా ఉందని,అది నకిలీ ఆన్లైన్ కల్గి ఉన్నదని, దొంగ ఆన్లైన్ అడ్డు పెట్టుకొని దానిపై ఉపాధి హామీ పథకం ద్వారా దొంగ బిల్లులు చేసుకుని లబ్ది పొందుతున్నారని స్థానికులు ద్వారా తెలిసింది.



# తెలుగు భాషను సజీవంగా ఉంచడమే శ్రీశ్రీ కళావేదిక లక్ష్యం

### మదనపల్లెలో ఘనంగా 158వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం - అతిథులకు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీలో శ్రీరామ కమ్యూనిటీ హాల్ నందు 38 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్,జాతీయ అధ్యక్షులు జి.ఈశ్వరి భూషణం,జాతీయ కార్యదర్శి డాక్టర్ జి పార్థసారథి,గౌరవ సలహదారులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,కొండూరి ధనలక్ష్మి,జిల్లా అధ్యక్షులు మంజుప్రీతమ్ కుంటముక్కల,జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కామ కోటి ప్రసాదరావు,తెలుగు భాష సంఘం మాజీ సభ్యులు,ప్రముఖకవి వేంపల్లి అబ్దుల్ ఖాదర్,కో-ఆర్డినేటర్ మోహన వల్లి,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ కవిత రాణి,మరసం ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధర్ ఆచారి, కన్వీనర్ అశోక్ కుమార్ల సంయుక్త ఆధ్వర్యంలో 158 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం విజయవంతంగా జరిగింది.158వ కవి సమ్మేళనంలో జాతీయ స్థాయి నుండి స్థానికుల వరకు పెద్ద సంఖ్యలో కవులు,కళాకారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు భాష మృతభాషగా మారకుండా సజీవంగా ఉంచడం కోసం శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర మరియు జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో కవి సమ్మేళనాలు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతరంతో నూతన జవసత్వాలు నింపటం జరుగుతోందని స్పష్టం చేశారు.మాతృభాష మమ కారాన్ని చాటి చెప్పడంతోపాటు మరుగున బడుతున్న కవులను,కళాకారులను గుర్తిస్తూ కవి సమ్మేళనాల ద్వారా వారిని జాతికి దగ్గర చేయడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఇందులో భాగంగా డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ వృద్ధో రక్షతి రక్షితః కవితను చదివి వినిపించారు.కత్తిమండ ప్రతాప్ కుమార్,ఈశ్వరిభూషణం,డా.పార్థసారధిలు ఎన్.మునిగోపాలకృష్ణను దుశ్శాలువ,జ్ఞాపిక ,ప్రశంసా పత్రము,పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన అతిథులను శాలువాలు,పూల మాల,ధ్రువీకరణ పత్రం,జ్ఞాపిక లతో ఘనంగా సన్మానించారు. రచయితలు రచించిన నూతన పుస్తకాలను ఆవిష్కరించారు. అదేవిధంగా రిటైర్డ్ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మిని మోహన వల్లి,అశోక్ కుమార్,కామకోటి ప్రసాద్ రావు,డా పరంధామ గౌడలు ఘనంగా ఘనంగా సన్మానించారు.వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కవులు,కళాకారులను సన్మానిస్తు అక్షర యజ్ఞంలో వారు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో కవులుతమ కవిత్వంతో,కవితలతో అక్షర యజ్ఞానికి శ్రీకారం చుట్టి,తెలుగు బాషా గౌరవాన్ని చాటి చెప్పారు.కవి సమ్మేళనానికి హాజరైన వారికి అల్పాహరము,భోజనం,సాయం కాలము టీ,బిస్కెట్లను అందజేశారు.అన్నమయ్య జిల్లాస్థాయిలో జరిగిన శతాధికకవిసమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి సహాయ,సహకారాలు అందించిన దాతలకు డాక్టర్ఎన్.మునిగోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.



# పెన్నపేరూరులో మెంత తుఫాన్ అప్రమత్తత

▪ ఎంపీడీవో సుజాత సూచనలు ▪ గ్రామస్థుల భద్రతే ప్రాధాన్యం ▪ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అధికారులు పర్యటన



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** మెంత తుఫాన్ ప్రభావం నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాత సూచించారు. సోమవారం ఆమె పెన్నపేరూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు.తుఫాన్ పరిస్థితులపై సమగ్ర అవగాహన కల్పిస్తూ సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ సెక్రటరీ పరిమళ, గ్రామ సర్పంచ్ బి. లక్ష్మీ నరసయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ డీపీదీపిక, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ "ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అందరూ కలిసి కృషి చేయాలి. మెంత తుఫాన్ ప్రభావం కారణంగా పెన్నా నది ఉధృతంగా ప్రవ హిస్తోంది. అలాగే చిన్న కొత్తపల్లి సమీపంలోని గంగలచెరువు నిండిపోయిన నేపథ్యంలో పెన్నపేరూ రు గ్రామ పంచాయతీ ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. చెరువులు, వాగులు, వంతెనల వద్దకు వెళ్లకుండా పిల్లలను నిరోధించాలి" అని సూచిం చారు.సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి ఆమె, ప్రతి వార్డులో తుఫాన్ పరిస్థితులను పర్యవేక్షించి, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే సమా చారం అందించి రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది గ్రామంలో ప్రజలను అప్రమత్తం చేయడం, మునుపటి తుఫాన్ల అనుభవాలను గుర్తుచేసి సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.గ్రామ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ, "గ్రామ ప్రజలందరూ సురక్షితంగా ఉండడం మనందరి బాధ్యత. అధికారులు ఇచ్చిన సూచనలను కచ్చితంగా పాటించాలి"అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గజ్జల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల రక్షణ విషయంలో రాజకీయాలు పక్కనపెట్టి అందరూ ఒకే దిశగా ఆలోచించాలి. తుఫాన్‌ప్రభావంతగ్గేవరకు అందరూ అప్రమత్తంగా ఉండాలి" అని అన్నారు.సమావేశం అనంతరం ఎంపీడీవో సుజాత, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలోని చెరువులు, వాగులను పరిశీలించారు. సోమశిల వెనుక జలాల ప్రభావంతో మునకకు గురైన పెన్నపేరూరు, గంగ పేరూరు పొలాలను పరిశీలించారు. తుఫాన్ తీవ్రత పెరిగినట్లయితే పాఠశాల భవనాలు, సచివాలయం వంటి భద్రమైన ప్రదేశాలను తాత్కాలిక ఆశ్రయాలుగా సిద్ధం చేయాలని సూచించారు.



# అభివృద్ధిపై కోడూరు పంచాయతీ నాయకులతో ముక్కా సాయి వికాస్ రెడ్డి సమీక్ష



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలపై కోడూరు నాయకులతో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డిచర్చలుజరిపారు.ప్రజలకు అవసరమైన ప్రాథమికసదుపాయాలు, పంచాయతీ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై నేతలతో చర్చించారు. ప్రస్తుతం తుఫాను పరిస్థితులు ఉన్న నేపథ్యంలో, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు ప్రజలకు 24 గంటలు అందు బాటులో ఉండి అందరం సహాయం అందించాలన్నారు. పంచాయతీల్లో అవసరమైన చర్యలు తీసుకుని, ప్రజల ఆపద సమయాల్లో అండగా





నిలవాలనిస్థానిక నాయకులను కోరారు.ముఖ్యంగా తుఫాను కారణంగా వచ్చే వర్షాలు, గాలులు, విద్యుత్ అంతరాయం వంటి సమస్యలకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు పార్టీ కార్యకర్తలు, నేతలు సమిష్టిగా కృషి చేయాలని ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు.రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం తనవంతు కృషి నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కొత్తపేట పాఠశాల విద్యార్థులు ఎంపిక



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** కడప జిల్లా నందు మంటిపోరి జగతి పాఠశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి యు-14, యు-17 బాలబాలికల వాలీబాల్ పోటీలు సెలెక్షన్లు నిర్వహించబడ్డాయి. ఉమ్మడి జిల్లాల నుంచి ఆరు డివిజన్ల స్థాయిలో దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రదర్శన నిస్పించిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అర్హత సాధించారు.పుల్లంపేట మండలం, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోచదువుతున్న 10వతరగతివిద్యార్థి ఓంకార్ యు-17 విభాగం లోనూ, 8వ తరగతి చదువుతున్న నాగిరెడ్డి హారిక యు-14 బాలికల విభాగంలోనూ అర్హత సాధించారు. వీరు ఈ నెల 31వ తేదీ నుంచి రాజమండ్రి దగ్గరలోనికొవూరు గ్రామంలోజరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల హెడ్మాస్టర్ అలీ అక్బర్ తెలిపారు.ఈ సందర్భంగా, వ్యాయామ ఉపాధ్యాయులుడాక్టర్‌బాలశేఖర్,సాయిరాం, మరియు ఉపాధ్యాయులు రత్నం, మల్లికార్జున, ప్రసాద్, ఇంద్రవతి. క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డికి ఎన్ఆర్ఐ సంఘం వీడ్కోలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు వైసీపీ సీనియర్ నాయకులు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డికి ఆదివారం రాత్రి ఎన్ ఆర్ ఐ సంఘం నాయకులు కువైట్ విమానాశ్రయమనందు ఘనంగా వీడ్కోలు పలికేం దుకు దాదాపు 50 మందికి పైగా వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీస్థాయిలో తరలివచ్చారు.వారిలో ముఖ్యంగా రైల్వే కోడూరు రాఘవ రాజు పురం గ్రామానికి చెందిన సయ్యద్ ముహమ్మద్ తన స్నేహి తులతో కలిసి వచ్చి వీడ్కోలు పలికారు.రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలుగు కళాసమితిఆహ్వానం మేరకు 2025 అక్టోబరు 22 తారీఖున కువైట్ పోయిన విషయం తెలిసిందే.కువైట్ లో తెలుగు వారి అభిమానాన్ని చూరగొన్న ,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# టీటీడీ ఆధ్వర్యంలో 30 నుండి 5 వరకు కార్తీక మాస మహోత్సవాలు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఈనెల 30 నుండి వచ్చే నెల 5 వరకు 7 రోజులపాటు కార్తీక మాస మహోత్సవాలను నిర్వహించనున్నారు. భక్తకన్నప్ప ఆరాధించిన ఊటుకూరు శివాలయంలో ఈ ఉత్సవాలను నిర్వహించనున్నారు. ప్రతిరోజు సాయంత్రం 6 నుండి ఎనిమిది గంటల వరకు ధార్మికోపన్యాసములు, భజన కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ మేరకు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబు, ధర్మచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ఆలయ అర్చకులు ఫణి భూషణరావులు సోమవారం విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.ఇందులో భాగంగా కాకర్ల రాముడు, చమర్తి సుబ్బరాఘవరాజు, డాక్టర్ కోడూరు సుమన శ్రీ, చింతలబోయిన స్రవంతిలచే ధార్మికోపన్యాసాలు, స్థానిక భక్త సమాజంచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు చెప్పారు. వచ్చేనెల 5వ తేదీ బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 6 గంటల నుండి కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు.



# మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

▪ ప్రజలకు ఇబ్బంది రాకుండా కంట్రోల్ రూమ్ ఏర్పాటు ▪ ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ పట్ల నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.సోమవారం బెంగళూరు బస్టాండ ంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా కురిసే భారీ వర్షాలకు ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని,ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, తక్షణం టోల్ ఫ్రీకి కాల్ చేస్తే సంబంధిత అధికా రులు అందుబాటులోకి వచ్చి సమస్యలు పరిష్కరి స్తారని తెలిపారు. ఎలక్ట్రిసిటీ మరియు చెట్టు పడి పోయిన ఎడల తక్షణమే చెట్లను కత్తిరించి,దారి క్లియర్ చేయడానికి 6 టీం ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉండిసంబంధితవార్డులలో,గ్రామాలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ తుఫాన్ బాధిత ప్రాంతాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు అధికారుల అప్రమత్తత చేయాలని కోరారు.నిమ్మనపల్లి ,రామ సముద్రం మండలాల్లో సంబంధిత అధికా రులు ఎమ్మార్వో,ఎండిఓ అందుబాటులో ఉండి గ్రామీణ ప్రాంతాల్లోకూడాఎటువంటి సమస్యలు తలెత్తకు ండా జాగ్రత్తలు తీసుకొని,తుఫాన్ నుండి ప్రజలను రక్షించేందుకు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవోతాజ్ మస్రూర్ ,మునిసి పల్ కమిషనర్ ప్రమీల,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,జంగాల వెంకటరమణ,సూదిళ్ల సుధాకర్,నవీన్ చౌదరి,రైస్ మిల్ శశి కుమార్,జెసిబి వేణు,గౌస్ అజాం,రెడ్డి రాయల్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# వైకాపా జిల్లా మైనార్టీ సెల్ మహిళ విభాగం కార్యదర్శిగా షహనాజ్ బేగం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వైయస్సార్సీపి మైనార్టీ సెల్ మహిళా విభాగం అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ మండలం,మర్రిపాడుకు చెందిన సయ్యద్ షహనాజ్ బేగం నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులను జారీ చేసింది.ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత,మాజీ సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు.నవరత్నాలతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేస్తామని షహనాజ్ బేగం స్పష్టం చేశారు.అదేవిధంగా తనను ఈ పదవికి ఎంపిక చేసినందుకు మాజీ సీఎం జగనన్న,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ చింతలరామచంద్రారెడ్డి,మదనపల్లి ఇన్చార్జి నిస్సార్ అహ్మద్,వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ షమీమ్ అస్లాం మరియు పార్టీ నాయకు లకు పేరుపేరునాకృతజ్ఞతలుతెలియజేస్తున్నా నన్నారు. జిల్లాలో మైనార్టీ మహిళా విభాగాన్ని ఇప్పటినుండే బలోపేతం చేసి 2029 వైసీపీని గెలిపించుకొని ,జగన్మోహన్‌రెడ్డినిమరోసారి ముఖ్యమంత్రిని చేసేం దుకుశక్తివంచనలేకుండా పనిచేస్తామని ఆమెస్పష్టం చేశారు.అదేవిధంగా షహనాజ్ బేగంకు కో-ఆప్షన్ సభ్యురాలు బి.శారదా రెడ్డి,పలువురు వైసిపినాయ కులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# గుండాలకోన కర్కాటేశ్వర స్వామి దర్శనానికి ప్రజలు రావద్దు

▪ ఉధృతంగా సాగుతున్న గుండాల ఏరు ▪ పోలీసులు అధికారులు గుండాల కోనలో ప్రజలకు హెచ్చరికలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల పరిధి లోని పెద్దూరు, గ్రామం నుండి ఏడు కిలోమీటర్లు అడవి ప్రాంతంలో వెలసిన గుండాల కోన కర్కా టేశ్వర స్వామి, దర్శనానికి తుఫాను ను దృష్టిలో పెట్టుకుని భక్తులు ఇక్కడికి రా వద్దని పరిస్థితులను చూసాము ఉదృతంగా గుండాల ఏర్లు సాగుతు న్నాయి. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఈ యొక్క హెచ్చరికలు ప్రజలకు తెలియ జేస్తున్నామని రైల్వే కోడూరు రూలర్ సీఐ వెంక టేశ్వర్లు, చిట్వేలు ఎస్సై నవీన్ బాబు, వెల్లడిం చారు. కార్తీక మాసం అంటే శివాలయాల దర్శనార్థం కొండకోనల్లో ఉన్న ఆ పరమశివుని దర్శించుకునేందుకు భక్తులు బయలుదేరి వెళ్తారు. భక్తులకువానఇవన్నీకనపడవు స్వామివారి సన్నిధికి వెళ్లాలని సంకల్పాన్ని మనసులో నింపుకొని వెళు తూ ఉంటారు. ఈ నేపథ్యంలో మొదటి సోమ వారం, సందర్భంగా గుండాల కొనకు భక్తులు భారీగా వెళతారు. తుఫాన్ ప్రభావంతో కొండ కోనల నుండి గుండాల నుండి వృద్ధతంగా నీరు ప్రవహిస్తుండగా భక్తులకు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు తలెత్తకుండా దర్శనానికి రాకుండా ప్రజలకు సూచిస్తూ మండల స్థాయి అధికారులు ఆ పంచాయతీ కార్యదర్శి గుండాల కోనను సందర్శించి ప్రజలకు సూచనలు ఇచ్చారు హెచ్చరికలు తుఫాను ప్రభావిత ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ప్రజలకు తెలియ జేశారు. ఈసందర్భంగాసిఐ వెంకటేశ్వర్లు, మాట్లా డుతూ ప్రజలను దృష్టిలో పెట్టుకొని కార్తీకమాసా సందర్భంగా భక్తులు కొండ కోనల్లో ఉండే ఆల యాలకు వెళుతూ ఉంటారని ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకుఈయొక్క హెచ్చరికలు చేస్తున్నా మని వాగులు వంకలు ప్రవహించే వద్ద పిల్లలు వృద్దులు జాగ్రత్తలు వహించాలని తెలియజేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలను పూర్తిస్థాయిలో జల్లెడపడుతున్నట్లుఆయన తెలియజేశారు. ప్రజలు సహకరించాలనిఎటువంటిఘటనలు తలెత్తినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజ లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెంథా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

▪ అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ లకు కాల్ చేయండి ▪ కలకడ ఎంపీడీవో భాను ప్రకాష్



**కలకడ, మేజర్‌న్యూస్:** మెంథా తుఫాను నేపథ్యం లో కలకడ మండలంలోని అన్ని గ్రామ పంచా యతీల యందు గ్రామ ప్రజలకు హెచ్చరిక మరియు అలర్ట్ మెసేజ్ పంపడం అయినది అందరూ కూడా గ్రామ ప్రజలు తుఫాన్ నేపథ్యం లో 27, 28 మరియు 29 తేదీలలో అవసరమైన సరుకులు, కూరగాయలు, పాలు రెండు లేదా మూడు రోజులకు నిలువ చేసుకోవాలని, అనవ సరంగా బయట తిరగరాదని అలాగే అవసరమైన తాగునీరు, మందులు మొదలైనవి అందుబాటులో ఉంచుకోవాలని గ్రామ ప్రజలందరికీ తెలియ జేయడమైనది నిండిన చెరువుల దగ్గర ఈతకు గానీ లేదా సరదా కార్యకలాపాలు చేయరాదని, ప్రజలకు తెలియజేయడమైనది అలాగే ఎప్పటి కప్పుడు గ్రామపంచాయతీ ద్వారా ప్రభుత్వము ద్వారా అందించే సూచనలు పాటించాలని తెలియ జేయడమైనది. అన్ని గ్రామపంచా యతీలో కూడా గ్రీన్ అంబాసిడర్స్ రిక్షాల ద్వారా అలాగే గుడిలోని మైకుల ద్వారా మరియు ఆటోల ద్వారా ఈ సమా చారాన్ని గ్రామ ప్రజలకు అందరికీ అంద జేయమని తెలియజేయడం జరిగింది. అలాగే మండల కేంద్రంలో నీ తహశీల్దార్ కార్యాలయంలో మరియు ఎంపిడిఓ కార్యాలయం నందు, అన్ని గ్రామ సచివాలయం ల లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడము జరిగింది. తహశీల్దార్ కార్యాలయం కంట్రోల్ రూమ్: 8977942408 కు, ఎంపిడిఓ కార్యాలయం కంట్రోల్ రూమ్: 7799174791,7799398878కి సమాచారము కొరకు సంప్రదించవచ్చు. అలాగే ప్రజలకు తుపాను కి సంబంధించి ఎలాంటి ఇబ్బంది వున్న, ప్రజలు నుంచి సమాచారము కూడా కంట్రోల్ రూమ్ కి అందజేయాలని కోరడమైనది.

## సానిపాయి గ్రామపంచాయతీ రికార్డులు మాయం



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** సానిపాయి గ్రామపంచాయతీలో 2021 నుండి 2024అక్టోబర్ వరకు నిధుల దుర్వినియోగంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫిర్యాదుచేసినకూటమినాయకులు. ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల ప్రకారం అప్పటి కలెక్టర్ చామకూరి శ్రీధర్ విచారణకు ఆదేశించడం జరిగినది. విచారణలో పెద్ద ఎత్తున నకిలీ బిల్లులతో నకిలీ సంతకాలతో నిధులు దుర్వినియోగం జరిగాయని విచారణ నివేదికలో విచారణ అధికారులు తెలియజేశారు. ఇప్పుడు పంచాయతీ కార్యదర్శి వారు నా వద్ద ఎటువంటి రికార్డులు లేవని చెప్పడం అనుమానాలకు దారితీస్తుంది. దీనిపై పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. దీనిపై త్వరలో విజిలెన్స్ ఎంక్వయిరీ జరగనుందని అధికారుల నుంచి సమాచారం.




## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు గ్రామ మహిళ పోలీసులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల లో మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కురుస్తున్న తుఫాన్ వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు వంకలు పొంగిపొర్లుతున్నట్లు తెలిపారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పిం చి చెరువుల వద్దకు, వాగులు వంకల వద్దకు పిల్లల్ని వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించేలా వారికి తెలియజేయాలని తెలిపారు.గ్రామాలలో అందు బాటులో ఉండి తుఫాను పట్ల ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాలలో గంజాయి, జూదం కోడిపందాలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించి వాటిని నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తుంటే వాటిని అరికట్టేలా చూడాలని వారికి సూచించారు.ఈ సమావేశంలో గ్రామ పోలీసులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ5.73 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టిడిపి నాయకులు ఆర్భాటంగా పంపిణీ చేశారు.ఉదయం ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలోని ఎద్దుల వారి పల్లి, గుండ్లపల్లి, గోపిదీన్నే, బాలిరెడ్డిగారిపల్లి, రేణుమాకులపల్లి, రెడ్డి కోట పంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపినాయకులు తంబళ్లపల్లి చరిత్రలో ఏ ప్రభుత్వంలోలేనివిధంగాఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులపంపిణీజరగడం హర్ష నీయమన్నారు. కార్యక్రమంలో రెడ్డప్పరెడ్డి, తులసీదర్‌నాయుడు,రామచంద్ర,దండువారిపల్లిరమణ, నరసిం హులు, పురు షోత్తం,మీసాలభాస్కర్‌నాయుడు,జగదీష్, వీరాంజనేయులు, కాలానారా యణ, మధు,బేరిశ్రీనివాసులు, కోటకొండ రెడ్డప్ప, రామచంద్రారెడ్డి, బిజెపి నాయ కులుశంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె ఎంపీపీగా చిటికి శ్యామలమ్మ బాధ్యతలు..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల పరిషత్ అధ్యక్షురాలుగా వైకాపా కు చెందినచిటికిశ్యామలమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 12వ తేదీన మాజీ ఎంపీపీ అనసూయమ్మ జడ్పీ సీఈవో కు రాజీనామా సమర్పించడంతో సోమవారం కోసువారిపల్లి ఎంపీటీసీ మండల వైస్ ప్రెసిడెంట్ చిటికి శ్యామల కోటిరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలిగా మండల ప్రత్యేక ఆహ్వా నితుడుగా గుండ్లపల్లి పంచాయతీ శిద్దావాండ్లపల్లి కు చెందిన వైకాపా సీనియర్ నేత ఎరుకలరెడ్డిల చేత ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనం తరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వైకాపా మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంపీపీ శ్యామల కోటిరెడ్డిని పూలమాలలు, దుశ్యాలువలతో ఘనంగా సన్మానించి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వార కనాథ్‌రెడ్డి,మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు.ఎమ్మెల్యేఆశయసాధనతో మండల అభివృద్ధి చేస్తా అని ఎంపీపీశ్యామలకోటిరెడ్డి. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ల ఆశయ సాధన కోసం మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారం చేసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎంపీపీ పదవికి సహకరించిన పెద్దిరెడ్డి కుటుంబానికి జన్మజన్మలకు రుణపడి ఉంటామని వారితో పాటు వైకాపా ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ అందరికీ అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికిమండలంలోనిఎంపీటీసీలు, సర్పంచులు,వాటర్షెడ్‌చైర్మన్లు,వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# తుఫాన్ సహాయ చర్యలకు వైజాగ్ వెళ్లిన ఏఈ గిరిధర్ బృందం



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దతిప్పసముద్రం ఏఈ గిరిధర్ వారి సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి ప్రజలకు సహాయం అందించేందుకు సోమవారం వైజాగ్ నగరానికి వెళ్లింది.ఈ సందర్భంగా ఏఈ గిరిధర్ మాట్లాడుతూ సాధారణంగా అక్టోబర్,నవంబర్ మాసాలలో తుఫాన్లు ఏర్పడు తుంటా యన్నారు. ప్రస్తుతంఏర్పడినమొంథాతుఫాన్ ప్రభావం ఎక్కువగాఉంటుందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖపట్నంలో సహాయక చర్యల్లో నిమగ్నం కావడం జరుగు తుందన్నారు.విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండడమే మా లక్ష్యమన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతప్రజలుఅప్రమత్తంగాఉండాలని, అత్య వసరపరిస్థితుల్లోతప్పబయటకురావద్దని సూచించారు.

# నగల తయారీ పేరుతో లక్షల్లో వసూలు - అజ్ఞాతంలోకి వ్యాపారి

– పోలీస్ స్టేషనుకు బాధితులు పరుగులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** గత కొన్నేళ్లుగా నమ్మకంగా నగల వ్యాపారం నిర్వహిస్తూ ఆభరణాలు తయారు చేస్తూ కస్టమర్లకు నమ్మకాన్ని కలిగించిన ఓ నగల వ్యాపారి పెద్దమొత్తంలో నగదు,నగలు వసూలు చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.గత పది రోజులుగా షాపు తెరవక పోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.తమకు న్యాయం చేయాలంటూ సోమవారం పోలీస్ స్టేషనుకు పరుగులు పెట్టారు.ఈ మేరకు స్థానిక ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితులు తెలిపిన వివరాల మేరకు మదనపల్లె పట్టణం,స్థానిక సిపాయి వీధికి చెందిన కె.సురేష్ కుమార్ అనే వ్యక్తి శ్రీ సాయి సురేష్ జ్యువెలర్స్ పేరుతో స్థానికంగా జ్యువెలరీ షాపును నిర్వహిస్తున్నారు.ఇందులో బంగారు ఆభరణాలు విక్రయించటంతోపాటు ఆర్డర్ ప్రకారం ఆభరణాలు తయారు చేయించి ఇచ్చేవాడు.ఇతనితోపాటు అన్ననాని,తండ్రి నారాయణ ఆచారి పనిచేసేవారు కాగా ఇతనికి మదనపల్లె మండలం బొమ్మనచెరువుకు చెందిన మహేష్ రూ.3,40,000 చెల్లించి ఆభరణాలు ఆర్డర్ ఇచ్చాడు.అదేవిధంగా రెడ్డి ప్రసాద్ అనే అతను 150 గ్రాముల పాత బంగారు, రూ.15,00,000 నగదు ఇచ్చి ఆభరణాలు చేయించమని ఆర్డర్ ఇచ్చాడు.పట్టణానికి చెందిన రవిచంద్ర రూ. 3,00,000, రవితేజ రూ.8 లక్షలు ఇచ్చారు.ఇలా పలువురి వద్ద నగలు ఆర్డర్ తీసుకున్న సురేష్ కుమార్ లక్షల్లో వసూలు చేసి కుటుంబ సభ్యులతో సహా గత పదిరోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.షాపు తెరవకపోవడం, ఫోన్ నంబర్ స్విచ్ ఆఫ్ వస్తుండడంతో ఏమి చేయాలో పాలుపోని బాధితులు మోసపోయామేమోనని భావించి సోమవారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషనుకు పరుగులు పెట్టారు.జరిగిన మోసం,అన్యాయంపై ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు తీసుకున్న పోలీసులు విచారణ చేస్తామని తెలిపారు.అయితే సురేష్ కుమార్ వీరి వద్దనే కాకుండా పలువురి వద్ద నగలు,నగదు తీసుకుని ఉడాయించాడని,సుమారు రూ.20 కోట్లకుపైగానే కోర్టులో ఐపి దాఖలు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలిసింది.అయితే పోలీసులు బాధితులకు ఏవిధంగా న్యాయం చేస్తారో,వేచి చూడాల్సి ఉంది.

# ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్



**రాజంపేట మేజర్ న్యూస్:** ఈనెల 31వ తేదీన జరగనున్న ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని రాజంపేట నియోజకవర్గ అంతటా జెండా ఎగురవేతలు, సభలు, సమావేశాలతో ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ సికిందర్ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ కార్మికుల హక్కుల సాధనకు, దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ కీలక పాత్ర పోషించిందన్నారు. 105 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఏఐటీయూసీ బానిస వ్యవస్థకు, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా నిత్యం పోరాటం సాగించిందని గుర్తు చేశారు.ఇప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కార్మిక ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు, ఇప్పుడు కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు.8 గంటల పనిదినం, 44 కార్మిక చట్టాలు, కార్మిక సంఘం ఏర్పాటుకు హక్కు, సమ్మె హక్కు, పారిశ్రామిక వివాదాల చట్టం వంటి ఎన్నో హక్కులు కఠోర పోరాటాల ద్వారా సాధించామని, కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి ఆ హక్కులను దెబ్బతీస్తోందని ఆయన విమర్శించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక హక్కులను రద్దు చేయడానికి ప్రభుత్వం కుట్రపూర్వకంగా అడుగులు వేస్తోంది అని ఈ సికిందర్ పేర్కొన్నారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా లేబర్ కోడ్లు రూపొందించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.నవంబర్ 26న దేశవ్యాప్తంగా 12 కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, రాష్ట్ర స్థాయి సంఘాలు ఐక్యంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. జిల్లాలో కూడా భారీ ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి, సమాన పనికి సమాన వేతనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు రమణ ప సుబ్రహ్మణ్యం హమాలి యూనియన్ సూరి బజారి హమాలి యూనియన్ రవికుమార్. కోవెట్ల. తిప్పన్న, సిద్దయ్య,ఈశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు,దివ్యాంగుల సేవలో తరిస్తున్న ఉదయ మోహన్ రెడ్డి

– వెలుగు సేవా సదన్ లో అట్టహాసంగా పుట్టినరోజు వేడుకలు

– మఫ్లర్లు,బెడ్ షీట్లు,బట్టలు,చీరలు పంపిణీ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వృద్ధులు,దివ్యాంగుల కొరకు తన జీవితాన్ని అంకితం చేస్తున్న వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.సోమవారం ఆయన జన్మదిన వేడుకలువెలుగుసేవ సదన్ నందు అట్టహాసంగా జరిగాయి.ముందుగా వెలుగు సిబ్బంది,దివ్యాంగులు,వృద్ధులు మధ్య ఉదయ మోహన్ రెడ్డి కేక్ కట్ చేయగా వారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వెలుగు కుటుంబం తన జీవితానికి ప్రాణవాయువు అని అన్నారు.అలాగే దివ్యాంగ పిల్లలు,వృద్ధ మహిళల సేవకు తన జీవితం అంకితం చేయడం గర్వంగా ఉందన్నారు.అనంతరం ఉదయ్ మోహన్ రెడ్డి వృద్ధులకు మఫ్లర్లు,దివ్యాంగులకు బెడ్ షీట్లు,బట్టలు,ఆయాలకు చీరలను అందజేశారు.ఈ వేడుకల్లోట్రెజరర్ఎన్.రఘునాథరెడ్డి,కన్వీనర్‌భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి, వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,సిబ్బంది, దివ్యాంగులు,వృద్ధులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో వీఆర్‌ఏ లక్ష్మన్న మృతి

– రెవెన్యూ అధికారులు,సిబ్బంది సంతాపం



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో మండలంలోని బండ్రేవు పంచాయతీ వీఆర్‌ఏ (బంట్రోతు)గా విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మన్న సోమవారంమృతిచెందారు.గత 30 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో ఆయన విశేషమైన సేవలుఅందించారు.రైతు సమస్యలు పరిష్కారానికి ఎంతో కృషిచేశారు.విధుల్లో నిబద్ధత,అంకితభావంతో ఆయన పని చేసేవారు.నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.ఆయన మృతి పట్ల తహసిల్దార్ తేజస్విని,రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది సంతాపం తెలిపారు.

# మారమ్మ దేవస్థానంకు విరాళం

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మారమ్మ దేవస్థానం కు బుధారపువెంకటరమణ30వేలరూపాయల విరాళాలని అందజేశారు. సోమవారం నాడు ఆలయ నిర్వాహకుల సమక్షంలో ఈ విరాళాన్ని అందజేస్తూ ఆలయ అభివృద్ధికి మారమ్మ తల్లి సేవకు ఈ విరాళాన్ని వినియోగించాలని, భక్తులకు కల్పవల్లిగా నమ్మిన వారికి అమ్మగా అండగా ఉంటున్న మారమ్మ తల్లికి సేవ చేసుకోవడం మహాభాగ్యమని, భవిష్యత్తులో కూడా మారమ్మ తల్లి దేవస్థానానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని వెంకటరమణ తెలియజేశారు.



## భారీవర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**– టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ సూచనలు**



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ప్రభావంతోభారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిడిపి పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ సూచించారు. ఈసందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఏర్పడిన తుఫాన్లలో మొంథా తుఫాన్ ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఇప్పటికే మండలంలో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండగా చెరువులు పూర్తి స్థాయిలో నిండిపోయా యన్నారు. కావున విద్యార్థులు,యువకులు చెరువుల వద్దకు వెళ్లకూడదని,లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడానికి అధికార యంత్రాంగంతోపాటు టిడిపి శ్రేణులు సిద్ధంగా ఉన్నాయన్నారు.

## విపత్కర పరిస్థితుల్లో ప్రజాసేవకు సేదా ఫౌండేషన్ సిద్ధం

**– పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ ఖాదర్ ఖాన్ స్పష్టం**




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, ముఖ్యంగా మొంథా తుఫాను కారణంగా మదనపల్లి నియోజకవర్గంలోని అనేక లోతట్టు ప్రాంతాలలోని పేదవారి ఆదుకునేందుకు సేదా ఫౌండేషన్ సిద్ధంగా ఉందని,సేదా ఫౌండేషన్ మరియు తాజ్ హెూటల్ గ్రూప్స్ ఓనర్ పఠాన్ ఖాదర్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అయన మాట్లాడుతూ సేదా ఫౌండేషన్ తరఫున పేదవారి, రోజువారీ కార్మికుల, నివాస సౌకర్యం లేని అన్నార్తుల కోసం అత్యవసర భోజన సాయం అందించేందుకు మా సంస్థ సిద్ధంగా ఉందన్నారు. కరోనా కాలం వంటి కఠిన పరిస్థితుల్లో కూడా సేదా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందేనని,అలాంటి విపత్కర పరిస్థితుల్లో, నేటి మొంతా తుఫాన్ నేపథ్యంలో మదనపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు, భారీవర్షం వలన ఇబ్బంది పడితే,వారికి అత్యవసర భోజన సాయం కోసం మమ్మల్ని 9966699191 నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## రెడ్డివారిపల్లిలో సంవత్సర కాలంపై నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పట్టించుకోని అధికారులు

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలం స్థానిక రెడ్డివారి పల్ పంచాయతీలోగ్రా మ ప్రజల కోరిక మేరకు ఒక అడుగు ముందుకు వేసిన శ్రీకారం శివయ్యతన సొంత నిధులతో గ్రామంలోని చెత్తతో పేరకపోయినా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ శుభ్రం చేయిస్తున్న శ్రీకారం శివయ్య.రైల్వేకోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సుమారు సంవత్సర కాలం పైనుండి అధికారులు పట్టించుకోకపోవడంతో చెత్త పేరకపోయి డ్రైనేజ్ బ్లాక్ అవ్వడంతో తన సొంత నిధులతో దగ్గరుండి గ్రామంలోని డ్రైనేజ్ ను శుభ్రం చేయించారు.



# నామినేటెడ్ పదవుల్లో రజకులకు సముచితస్థానం కల్పించాలి

**రజక కార్పొరేషన్ ఛైర్పర్సన్,రాజ్యసభ ఎంపిలకి వినతి – రజక సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న రజకులను తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి సముచిత స్థానం కల్పించాలని రజక కార్పొరేషన్ ఛైర్పర్సన్ సావిత్రి, రాజ్యసభ ఎంపి వెంకటపాకా సత్య నారాయణకు,మాజీ ఎమ్మెల్సి దువ్వారపు రామారావుకి టిడిపి రజక సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి వినతిపత్రాలు అందజేశారు. ఆదివారం ఎన్టిఆర్ జిల్లా తిరువూరులో రజక ఆకాంక్ష బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువ,పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. అలాగే రజకుల ఆకాంక్షను వ్యక్తపరుస్తూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా రాజ్యసభ ఎంపీ వెంకటపాకా సత్యనారాయణ జాతి భవిష్యత్తుకు అండగా ఉండడంతోపాటు రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తి న్యాయం జరిగే విధంగా రాజీలేని పోరాటం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే రజక కార్పొరేషన్ చైర్పర్సన్ సావిత్రి సైతం రజకుల అభివృద్ధికిఅన్నివిధాలుగా సహాయ,సహకారాలు అందించడానికి సానుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లోను,తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పదవుల్లో అర్హులైన రజకులకు అవకాశాలు కల్పించి జాతి ఎదుగుదలకి సహకారం అందించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని గుర్తు చేశారు. గడిచిన ఇరవై ఏళ్లకుపైగా మదనపల్లి డివిజనులో పార్టీకి విధేయులుగా సేవలు అందిస్తున్న విషయాన్ని పార్టీ పెద్దలు పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని కోరారు. కుల వృత్తికే పరిమితమైన రజకులకు రాజకీయంగా అవకాశాలు వస్తేనే గుర్తింపు,గౌరవం ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ జాతి అభివృద్ధికి అధిష్టానం పదవులు, అవకాశాలు కల్పిస్తేనే అభివృద్ధి జరుగుతుందని అభ్యర్థించారు. టిడిపితోనే రజకుల భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కలిచెర్ల రామ్మూర్తి,జెల్లెల శ్రీరాములు పాల్గొన్నారు.